06ATP27_06ATP27.qxd 16-07-2025 PM 10:57 Page 1



# అర్హులైన పేదలకు, చేనేతలకు ఇంటిస్థలం,ఇళ్లు ఇవ్వాలి...!

**గత పాలనలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూడాలి. అధికారులతో చర్చించిన పరిటాలశ్రీరామ్...!**



అధికారులతోసమావేశమైన పరిటాలశ్రీరామ్

ధర్మవరం, జూలై 16 (ప్రభాతవార్త)

ధర్మవరం నియోజకవర్గంలో అర్హులైన పేదలకు, చేనేతకార్మికులకు ఇంటి స్థలంతోపాటు ఇళ్లు కూడా నిర్మించి ఇచ్చే బాధ్యత మనదేనని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. బుధవారం లక్ష్మీచెన్నకేశవ పురంలోని పార్టీకార్యాలయంలో రెవిన్యూ,మున్సిపల్,హౌసింగ్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో హౌసింగ్ డీఈ శంకర్ లాల్. ఏఈ చిరంజీవి, మున్సిపల్ ఆర్ఐ శివకుమార్, టీపీఓ అలివేళమ్మ, విజయభాస్కర్, టిడ్కోఇళ్ల ప్రతినిధి తిరుమణి. ఇన్చార్జ్ తహశీల్దార్ సురేశ్, వీఆర్వో రవిశేఖర్ రెడ్డి,మండల సర్వేయర్లు పాల్గొన్నారు. ప్రధానంగా మంత్రిసత్యకుమార్ యాదవ్ చేపట్టిన పాదయాత్రలో గత 15 రోజులుగా తాను నిర్వహిస్తున్న సుపరిపాలన కార్యక్రమాల్లో వచ్చిన పిర్యాదులు,విజ్ఞప్తులపై చర్చించారు. అంతేకాకుండా చాలామంది ఇళ్లపట్టాలులేవని, ఇళ్లమంజూరుకి సంబంధించిన పిర్యాదులే ఎక్కువగా వచ్చాయని పరిటాలశ్రీరామ్ అధికారులతో అన్నారు. వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలోజరిగిన పొరపాట్ల వల్ల ప్రజలునేటికి కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలు రద్దుచేయడం, కొత్తగా ఇచ్చిన వాటికి సంబంధించిన స్థలాలు చూపకపోవడం, పేదల ఇళ్ల స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం వంటివి ఎన్నో ఉన్నాయని పరిటాలశ్రీరామ్ అన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతిసమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.బేస్ లెవల్ వరకు పూర్తి అయిన ఇళ్ల నిర్మాణాన్ని త్వరగాచేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి అర్హత ఉన్న వారి జాబితాలను సిద్ధం చేయాలని పరిటాలశ్రీరామ్ సూచించారు. ఈ సమావేశంలో అధికారులతోపాటు టీడీపీపట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్, ప్రధానకార్యదర్శి పురుషోత్తంగౌడ్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడికి ఘనసన్మానం

అమరాపురం జూలై 16 ప్రభాతవార్త



సన్మాన కార్యక్రమం దృశ్యం

మండల పరిధిలోని నాగోనపల్లి గ్రామం నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్న పి చంద్రమోహన్ కు పాఠశాల కమిటీ, మరియువిద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు బుధవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా దాదాపు 7సంవత్సరాల పాటు నాగోనపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తూ తాడిమర్రిమండలం చిన్నచిగులరేవు గ్రామానికిబదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడు చంద్రమోహన్ సేవలను కొనియాడారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతోపాటు మంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దినట్లు వక్తలు పేర్కొన్నారు. విద్యార్థులు కంటతడి పెడుతూ మాగ్రామాన్ని వదిలివెళ్ళకండి సార్ అని వేడుకోవడం జరిగింది. అదేవిధంగా టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, డీలర్ జయప్ప, రాజు, సిద్దేశ్వర,హనుమంతరాయతదితరులు మరియు పాఠశాల కమిటీ ప్రధానోపాధ్యాయుడిని శాలువా వేసి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శివకుమార్ బదిలీపై వెళ్తున్నా ప్రధానోపాధ్యాయుడిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.

# సింగల్ విండో అధ్యక్షుడు గణేష్‌కి ఘన సన్మానం



సన్మానం చేస్తున్న దృశ్యం

**అమరాపురం జూలై 16 ప్రభాతవార్త**

అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా ఎంపికైన మాజీ టిడిపి మండల కన్వీనర్ గణేష్ ను నాగోనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మంజునాథ్, డీలర్ జయప్ప, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, మాజీ ఎంపిటీసీ చంద్రప్ప, మండల డీలర్ల సంఘ అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ ఎంపిటిసి లింగరాజు, డీలర్లు శకునప్ప, నాగరాజు, నిద్ర గట్ట సర్పంచ్ లోకేష్ , మాజీ సర్పంచ్ హనుమంతరాయ, శ్రీనివాస్ తదితరులు టిడిపి కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానం చేశారు. టిడిపి మండల కన్వీనర్ గా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసిన విధంగానే, సహకార సంఘం అధ్యక్షుడిగా రైతులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని నూతన సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ ని వారు కోరారు. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలకు నాయకులు కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎరువులు దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి ముస్తఫా..

ధర్మవరం రూరల్ జూలై 16 ప్రభాతవార్త



**ఎరువుల దుకాణంలో సీడ్స్ బ్యాగులను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి ముస్తఫా**

ధర్మవరం మండల వ్యవసాయ అధికారి ముస్తఫా బుధవారం ఎరువుల దుకాణాన్ని తనిఖీ నిర్వహించారు. కోరమండల్ ఇంటర్నేషనల్ ఎరువుల దుకాణం నందు ఐదు రకాల ఎరువులకు సంబంధించిన నమూనాలు సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపడం జరిగిందని తెలిపారు. అనుమతులు లేని క్రియాజన్ అగ్రీ అండ్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కు సంబంధించిన రూ .154354 / విలువ గల 142 బస్తాల ఎఫ్20 ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయాలని ఎరువుల దుకాణ యజమానికి ఆదేశించారు. ఎరువుల దుకాణం బయట స్టాకు మరియు ధరల పట్టిక రోజు అప్డేట్ చేయవలసిందిగా ఎరువుల అమ్మకాలకు సంబంధించి రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాల్సిందిగా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టోర్ ఇన్చార్జ్ మహేష్, సిబ్బంది కృష్ణారెడ్డి ,రామ్మోహన్ పాల్గొనడం జరిగింది.

# ప్రజాసంక్షేమం, సమాజశ్రేయస్సు కోసం సేవ చేయాలి

**సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు,నందిని**

ధర్మవరం, జూలై 16(ప్రభాతవార్త)



**ర్యాలీ నిర్వహిస్తున్న జడ్జీలు, న్యాయవాదులు**

ప్రజాసంక్షేమం, సమాజశ్రేయస్సు కోసం సేవ చేయాలని సీనియర్ సివిల్జి వెంకటేశ్వర్లు, జూనియర్ సివిల్ జడ్జి నందిని న్యాయవాదులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ లీగల్సర్వీసెస్ అథారిటీవారిఆధ్వర్వంలో జిల్లాజడ్జి భీమరావు ఆదేశాల మేరకు బుధవారం ధర్మవరంలో మద్యవరి త్వమ్ దేశం కోసం అనే కార్యక్రమాన్ని 90 రోజుల స్పెషల్ డ్రైవ్లో భాగంగా సీనియర్సివిల్జి వెంకటేశ్వర్లు, జూనియర్ సివిల్‌జడ్జి న్యాయవాదులు,కక్షిదారులు, కోర్టు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యవర్తిత్వమ్ యొక్క ప్రయోజనాలను వివరించారు. మధ్యవర్తిత్వమ్ ద్వారా ప్రజలు శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. అంతకాకుండా ఎలాంటి ఒత్తిడి, పక్షపాతం ఉండదన్నారు. న్యాయబద్దంగా, చట్టబద్దంగా ఉంటుం దన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాసంఘాలుప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుకోసం మధ్యవర్తిత్వమ్ అనే ఉద్యమంలో పాల్గొని వియవంతం చేయాలన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలకు లక్ష విరాళాలు

**బత్తలపల్లి, జూలై 16 ప్రభాతవార్త**



నియోజవర్గ కార్యదర్శికి విరాళాలు అందజేస్తున్న మండల సిపిఐ నాయకులు

ధర్మవరంలో ఈ నెల 31, ఆగస్టు ఒకటిన జరిగే సిపిఐ జిల్లా మహాసభలకు మండల సిపిఐ నాయకులు లక్ష రూపాయలు విరాళాలు సేకరించి అందజేశారు. బుధవారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధుకు లక్షరూపాయల విరాళాల నగదును మండల సిపిఐ, అనుబంధ సంఘాల నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ జిల్లామహాసభలకు హాజరయ్యేపార్టీ నాయకులు కార్యకర్తలు ఖర్చుల నిమిత్తం మండలంలోని వివిధ గ్రామాలలోని నాయకులు, రైతుల నుండి విరాళాలు సేకరించడం జరిగిందన్నారు. ఆ మొత్తాన్ని మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శికి అందజేశామన్నారు. తమకు అడిగిన వెంటనే విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత, చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, సిపిఐ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, సహాయ కార్యదర్శులు ఓబిలేష్, సన్న పెద్దన్న, సత్యప్ప, రామకృష్ణ, నాగభూషణ, లక్ష్మీనారాయణ, ఓబిలేష్ ,రమీజా, జయమ్మ, యం. ప్రభావతి, సత్యమయ్య, పెద్దన్న, నారాయణ, ఓసూరప్ప, కేశవరెడ్డి, అదెమ్మ, శాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు బయపడద్దు-అండగా ఉంటా

**మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి భరోసా**



మాజీ ఎమెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కలిసిన ఓబుళాపురం గ్రామ నాయకులు

**బత్తలపల్లి, జూలై 16 ప్రభాతవార్త**

ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో టీడీపీ బనాయించే అక్రమ కేసులకు బయపడాల్సిన అవసరంలేదని, అండగా తాను ఉంటానంటూ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మండలంలోని ఓబుళాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సానుభూతిపరుడు బండి క్రిష్టప్పపై టీడీపీ నాయకుల ప్రోద్భలంతో పోలీసులుఖి అక్రమంగా కేసు పెట్టడంతో గ్రామానికి చెందిన నాయకులు బుధవారం ధర్మవరం పట్టణంలోని కేతిరెడ్డి స్వగృహంలో కలిసి సమస్యను వివరించారు. పశువులను మేపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే క్రిష్ణప్ప తాను పొరపాటున సీఎం చంద్రబాబునాయుడు ఫోటో సెల్లో స్టేటస్ పెట్టుకున్నట్లు అంగీకరించినప్పటికీ కేసు పెట్టారని కేతిరెడ్డికి వివరించారు. వైఎస్సార్సీపీ హయాంలో ఇంతకన్నా ఘోరంగా వైఎస్సార్సీపీ నాయకుల ఫోటోలను మార్ఫింగ్ చేసి టీడీపీ కార్యకర్తలు పెట్టి సునఖానందం చెందారని, అప్పుడు ఏమీ చేయలేకపోయామన్నరు. ఇందుకు స్పందించిన కేతిరెడ్డి అప్పుడు మన నాయకులు పై నుంచి ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఏమీ చేయలేకపోయామన్నారు. ఇప్పుడు పరిస్థితులు చూస్తుంటే రాష్ట్ర నాయకులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎవ్వరూ ఏమీ భయపడాల్సిన అవసరంలేదని, అందరికి సమయం వచ్చినప్పుడు సమాధానం చెబుతామన్నారు. అంతవరకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కేతిరెడ్డిని కలిసిన వారిలో బాధితుడు బండి క్రిష్ణప్ప, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఈడిగ కాశప్ప, ముసలప్ప, బోయపాటి సూర్యనారాయణ, నాయకులు బండి నాగభూషణ. బాల చెన్నప్ప, బండి ఆదినారాయణ. బాల సూర్యనారాయణ, మాలగుండ్ల శ్రీనివాసులు, బండి కేశవయ్య, తరుణ్ కుమార్, నాగేష్, పవన్ కుమార్, రమేష్ తదితరులు ఉన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోండి

**-డీఈవో ప్రసాద్‌బాబుకు విన్నవించిన విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు**



**డీఈవో ప్రసాద్‌బాబుకు వినతిపత్రం అందిస్తున్న విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు**

**ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని నిబంధనలను అతిక్రమిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ప్రసాద్‌బాబుకు విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు విన్నవించారు. బుధవారం జిల్లా కేంద్రం అనంతపురంలో డీఈవోను కలిసిన జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ ఆందోళనల నేపథ్యంలో మండల విద్యాధికారి పట్టణంలోని వివిధ పాఠశాలకు నోటీసులు జారీ చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వేలు, లక్షలాది రూపాయల ఫీజులు వసూళు చేస్తున్నాయన్నారు. ఒక పాఠశాలలో విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు. ఆయా పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు సాకే పురుషోత్తం, సలహాదారు మధుప్రసాద్, ఉపాధ్యక్షులు పృధ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి హిరణ్య, కార్యదర్శి ఎరుకుల మహేంద్ర, అధికార ప్రతినిధి గణేష్, కార్యవర్గ సభ్యులు రామాంజినేయులు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చాం.. వెళ్లాం అన్నటు కాదు.. పార్టీ నాయకులతో పరిటాల శ్రీరామ్

**- రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ ఇన్‌చార్జ్‌లు ముఖ్య నాయకులతో సమావేశం**



సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

రామగిరి, జులై 16 ప్రభాతవార్త

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించి రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల నాయకులతో పరిటాల శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. రామగిరి పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌లో రెండు మండలాల బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ ఇన్‌చార్జిలు, ఇతర ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. రెండు మండలాలల్లో సుపరిపాలన ఎంత వరకు వచ్చిందన్నది ఆరా తీశారు. కొన్ని చోట్ల 90శాతంకి పైగా పూర్తి చేయడాన్ని అభినందించారు. అయితే ఇది తక్కువ శాతం ఉన్న వారిని వివరాలను పోలింగ్ బూత్‌ల వారిగా చర్చించారు. ఎందుకు తక్కువ శాతం ఉంది. క్షేత్రస్థాయిలో నాయకులు ఎవరు వెళ్లడం లేదన్నది తెలుసుకున్నారు. మనం అధికారంలో ఉన్నప్పుడు మరింత బాధ్యతగా ఉండాలని ఈ సందర్భంగా శ్రీరామ్ సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని, ఇందులో నిర్లక్షంగా ఉంటే పార్టీ చర్యలు తీసుకోకతప్పదన్నారు. మరికొందరు ఈ కార్యక్రమానికి వచ్చామా వెళ్లామా అన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇది సరైంది కాదని, అసలు ఎవరెవరికి పథకాలు అందాయి, ఎవరెవరికి అందడం లేదన్నది తెలుసుకోవాలన్నారు. రేషన్ బియ్యం సక్రమంగా అందుతోందా, ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారా లేదా, అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్‌రోల్‌మెంట్ చేసుకున్నారా లేదా అన్న వివరాలు తెలుసుకోవాలన్నారు. ఇలాంటి అనేక అంశాలు తెలుసుకుంటూ ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా చేయాలని పరిటాల శ్రీరామ్ పార్టీ నాయకులకు సూచించారు.

# 22న ఉరవకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**-మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్**



**విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్**

ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త

ఉరవకొండ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 22వ తేదీన మంగళవారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ సమావేశానికి మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, జిల్లా ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు హాజరు కావాలని, అన్ని శాఖల మండలస్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో తప్పక హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈనెల 19వ తేదీలోగా ప్రగతి నివేదికలను మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో రెవెన్యూ, పౌరసరఫరాలు, త్రాగునీరు, ప్రాథమిక విద్య, విద్యుత్, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, సూక్ష్మనీటి పారుదల, రవాణా, స్త్రీ, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, ఎంపీ ఎన్ఆర్ఈజీఎస్, ఉద్యాన, పశుసంవర్ధక, చిన్న నీటి పారుదల, వెలుగు, రోడ్లు, భవనాలు, గృహనిర్మాణం, వాటర్ షెడ్స్ అంశాలతోపాటు అధ్యక్షులు అనుమతితో ఇతర అంశాలను చర్చించడం జరుగుతుందని వివరించారు.

# టీడీపీ సీనియర్ నాయకులు దండా మల్లికార్జున మృతి

**-గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస**

ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త



దండా మల్లికార్జున (ఫైల్‌ఫోటో)

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండా మల్లికార్జున (72) మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న సమాచారం. ఈ క్రమంలో బళ్లారిలోని తన కుమార్తె ఇంట్లో ఉంటున్న ఆయన బుధవారం ఉదయం 7 గంటల సమయంలో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య సుజాతమ్మ, కొడుకు రఘు, కుమార్తె హారతి ఉన్నారు. గురువారం ఉదయం 10.30 గంటలకు ఉరవకొండలో ఆయన అంత్యక్రియలు జరుగనున్నాయి. కాగా టీడీపీ నాయకులు, సన్నిహితులు దండా మల్లికార్జున మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోండి

మడకశిర జులై 16 ప్రభాతవార్త;



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రన్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు దేశంకోసం మధ్యవర్తిత్వం 90 రోజుల ( 1 జులై 2025 నుండి 30 సెప్టెంబర్ 2025 వరకు ) కార్యక్రమంలో భాగంగా న్యాయసేవాధికారసంస్థ అధ్యక్షులు ఆర్.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈనెల 10వతేదీ నుండి 16వతేదీ వరకు అవగాహన కల్పించి బుధవారం ముగింపు సందర్భంగా ర్యాలీనిర్వహించారు. అనంతరం న్యాయసేవాధికారసంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ మధ్యవర్తిత్వంద్వారా పెండింగ్‌లోఉన్న కేసులను పరిష్కరించుకొనేందుకు ఇదొకమంచిఅవకాశమని ఆయనఅన్నారు. కేసులను పరిష్కరించుకొనేవారు మధ్యవర్తిత్వకేంద్రం జిల్లాన్యాయ సేవాధికార సంస్థ, అనంతపురం వారిని సంప్రదించాలని వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు ఎస్‌పి.గోపినాథ్, బాబునాయక్, ఉమేష్‌చంద్ర, మరియు సర్వోదయ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ముత్తరాయనస్వామి జాతరకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**- దేవుని ఆశీర్వాదం పొందిన గుండుమల**

అగళి, జులై 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని గాయత్రికాలనీ గ్రామంలోవెలిసిన పురాతన ముత్తరాయునిస్వామి దేవునిజాతరకు రాష్ట్రటిడిపిఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిహాజరై పొలంలోవెలిసిన దేవాలయంలో దేవుని ఆశీర్వాదం పొందారు. తెల్లవారుజామునుంచి స్వామిని వివిధరూపాల్లో అలంకరించి గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలు హారతులుపట్టి ప్రదర్శనలు నిర్వహించారు. జాతరలో హాజరైన బంధువులకు విందుభోజనాన్ని ఏరా ్పటు చేశారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు స్వామి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మాజీ ఎంపిపి నరసింహప్ప, నాయకులు జయరామ్, రాజన్న, సునీల్ రంగారెడ్డి, భూతరాజు, రఘు, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి ఎంపిపి ఉప ఎన్నిక వాయిదా

**- కేవలం ఇద్దరు సభ్యులే హాజరు - భారీగా పోలీసు బందోబస్తు**

రామగిరి, జులై 16 ప్రభాతవార్త



**సభ్యులు హాజరు కాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలు**



**కోరం లేకపోవడంతో వాయిదా విషయాన్ని ప్రకటిస్తున్న ఎన్నికల అధికారి సంజీవయ్య**

రామగిరి ఎంపిపి ఉప ఎన్నిక బుధవారం వాయిదా పడింది. ఎంపిపి ఉప ఎన్నికకు నోటిఫికేషన్ మూడవసారి విడుదల కాగా సభ్యులకు అధికారులు నోటీసులు అందించిన ఎన్నికలలో ఎవరు పాల్గొనలేదు. టిడిపి సభ్యులు ఒకరు, వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చిన మరొక సభ్యుడు మాత్రమే హాజరయ్యారు. నిర్దేశించిన సమయానికి సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో ఎంపిపిస్థానం మహిళా రిజర్వేషన్ కావడంతో మహిళ సభ్యులు కూడా ఎవరు హాజరు కాకపోవడం కోరం లేకపోవడంతో వాయిదా వేస్తున్నట్టు ఎన్నికల అధికారి సంజీవయ్య ప్రకటించారు. దీంతో వాయిదా విషయాన్ని ఎన్నికల అధికారి సంజీవయ్య ప్రకటించారు. దీంతో వాయిదా విషయాన్ని ఎన్నికల ఉన్నతాధికారులకు జిల్లా పరిషత్ సీఈఓకు పంపుతున్నట్టు ఎన్నికల అధికారి తెలిపారు. ఇప్పటికే ఎన్నిక నోటిఫికేషన్ రాగా నాలుగు సార్లు ఎన్నిక నిర్వహణకు సభ్యులు రావాల్సి ఉన్నా వైసిపి సభ్యులు గైర్హాజరవుతుండటంతో ఎన్నిక వాయిదా పడుతూ వస్తోంది. కాగా ఎన్నిక ముందు వైసిపి సభ్యులు ఎన్నికకు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. అయినా ఎన్నికకు హాజరవుతారన్న ఉద్దేశ్యంతో పోలీసులు భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. ముందుగా ఊహించిన విధంగానే వాయిదాపడిందని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అగ్రహారంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, అధికారులు

తాడిమర్రి జూలై 16 (ప్రభాతవార్త)

రైతులు ఖరీఫ్ సీజన్లో సాగు చేసే ప్రతి పంటకు తప్పనిసరిగా ఈ క్రాఫ్, చేయించుకోవాలని అలాగే పంటలు చీడపీడల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని మరువపల్లి అగ్రహారం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తో పాటుమండల పట్టు పరిశ్రమ శాఖ అధికారి వేణుగోపాల్ నాయక్ పాల్గొని రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టు పరిశ్రమ అధికారి వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ రైతులు పట్టు పరిశ్రమ వైపు మొగ్గు చూపాలని అందులో అధిక లాభాలు సాధించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ లో జరగబోయే ని పంట నమోదు ప్రాముఖ్యత మట్టి నమూనా సేకరణ మరియు పంటల బీమా పథకం గురించి రైతులకు వివరంగా తెలియ చేశారు. ప్రస్తుతం వేరుశనగ పంటలో వచ్చే చీడపీడలు వ్యాధులు వాటి యజమాన్యం నియంత్రించే పద్ధతులు గురించి రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం అధికారులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తోపాటు అగ్రహారం మరువపల్లి గ్రామాలకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి క్వార్టర్స్‌లో 10 ఇళ్లల్లో చోరీ

పుట్టపర్తి టౌన్, జూలై 16, ప్రభాతవార్త



ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

శ్రీ సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి క్వార్టర్స్ లో మంగళవారం అర్ధరాత్రి భారీ దొంగతనం జరిగింది. ఏకంగా 10 ఇళ్లల్లోకి దొంగలు చొరబడి 34 తులాల బంగారం, ఎనిమిది లక్షలకు పైగా నగదు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. కలెక్టర్ బంగ్లా సమీపంలో ఈ ఘటన చోటు చేసుకోవడం తో పట్టణంలో చర్చనీ అంశంగా మారింది. నిరంతరం రద్దీగా ఉన్న ప్రాంతంలోనే ఈ ఘటన చోటు చేసుకోవడం వల్ల ప్రజల్లో భయాందోళనలను కలిగిస్తోంది. ఎస్పీ ఆఫీసుకు పూత వేట దూరంలో ఈ చోరీ జరగడం విశేషం. దొంగలు ఏకకాలంలో 10 ఇళ్లల్లో చొరబడి ఇంటి తాళాలను పగలగొట్టి బీరువాలను తెరిచి చోరీకి పాల్పడ్డారు. తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకోవడంతో స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై లింగన్న మరియు సిబ్బంది సిసిటీవీ ఫుటేజీలు పరిశీలించి ఆధారాలను సేకరించి నిందితుల కోసం గాలిస్తున్నారు.స్థానికులే ఈ దొంగతనానికి పాల్పడ్డారా లేక అంతర్రాష్ట్ర దొంగల ముఠా ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సింగల్ విండో అధ్యక్షునిగా పోతిరెడ్డి బాధ్యతలు స్వీకరణ

పెనుకొండ జులై 16 ప్రభాతవార్త



సింగల్ విండో అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరిస్తున్న పోతిరెడ్డి

పట్టణంలోని ఇస్లాపురం సింగల్ విండో అధ్యక్షునిగా చంద్రగిరి పోతిరెడ్డి నియమింపబడ్డారు. బుధవారం సింగల్ విండో కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. సొసైటీ సీఈఓ హరి నియమాక పత్రాన్ని అధ్యక్షునికి అందజేశారు. అదేవిధంగా సొసైటీ సభ్యులుగా గుట్టూరుకు చెందిన ఆదిశేషు నాగలూరుకు చెందిన గోపాలప్పలు నియమింపబడ్డారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని తెలుగుదేశం నాయకులు తివేంద్రనాయుడు సోమశేఖర్ నాయుడు సింగల్ విండో సిబ్బంది వారిని పూలమాలలుతో ఘనంగాసన్మానించారు. నూతనకమిటీకి అభినందనలు తెలియచేశారు. ఈసందర్భంగా నూతనంగాఎన్నికైన అధ్యక్షులు పోతిరెడ్డి మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర మంత్రి సవిత కు కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన వంతు రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. సొసైటీ అభివృద్ధికి నిరంతరం పని చేస్తానన్నారు. రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

## తొలి అడుగులో రోడ్ల దుస్థితి కనిపించలేదా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్

### రోడ్లు వేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది



సిపిఐ మహాసభ కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం జూలై 16 ప్రభాతవార్త

తొలి అడుగు లో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితి కనిపించలేదా అని, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ అన్నారు. బ్రహ్మసముద్రం మండలం ముద్దలాపురంలో ఈరోజు జరిగిన సిపిఐశాఖ మహాసభలో ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు మండల కార్యదర్శి నాగరాజు నాయక్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా నాయకులుమాట్లాడుతూ బ్రహ్మసముద్రం మండలంలో రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉన్నది అన్నారు. కళ్యాణదుర్గం కన్నేపల్లి రోడ్డు కోసం సిపిఐ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేశామని, ఇప్పటికీ తారు రోడ్డు వేసిన పాపాన పోలేదన్నారు. ముద్దలాపురం నుండి రాయలప్పదొడ్డికి వెళ్ళు రహదారి సమస్యను పరిష్కరించడంలో అధికారులు ప్రజాప్రతినిధులు విఫలమయ్యారుఅని తక్షణం రోడ్డుసమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలోకి కొండల నుండి వంక నీరు వచ్చి ఇళ్లలో చేరుతుందని, నీళ్ల గ్రామంలోకి రాకుండా శాశ్విత పరిష్కారం చూపాలన్నారు. శాఖ మహాసభలో పై సమస్యలు పరిష్కారం కోసం తీర్మానాలు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు శాఖ కార్యదర్శిగా ప్రకాష్ సహాయ కార్యదర్శిగా శివశంకర్ 15 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, ఈరన్న, నాగభూషణ, నాగరాజు, గాట్ ఈరన్న, శాంతమ్మ, హనుమక్క, రామాంజనేయులు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు ఆర్టిఓ కరుణాసాగర్ రెడ్డి

అమరాపురం జూలై 16 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం నందు హిందూపురం ఆర్టిఓ కరుణాసాగర్ రెడ్డి బుధవారం సుడిగాలి పర్యటన చేసి బస్సులు మరియు ఇతర వాహనాల రికార్డులను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ నాయుడు సమక్షంలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టిఓ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దున అమరాపురం ఉండడం ద్వారా నిబంధనలను అతిక్రమించి రికార్డులు సక్రమంగా లేకున్నా కూడా వాహనాలు రోడ్డుపై తిరుగుతున్నాయని అలాంటి వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా కర్ణాటక ప్రాంతం నుండి వచ్చే బస్సులు అనుమతి పత్రాలు, రికార్డుల పరంగా ఉన్న సమయాలను అతిక్రమించకుండా నడపాలని డ్రైవర్లకు కండక్టర్లకు సూచించారు. మూడు బస్సులకు ఆర్టిఓ జరిమానా విధించినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఆర్టిఓ అమరాపురం మండలంలో పర్యటిస్తున్నారనే సమాచారం తెలియడంతో అనుమతులు లేని వాహనాలు ఎక్కడికక్కడే నిలిపివేసినట్లు సమాచారం.

## చంద్రబాబు ద్వారానే అభివృద్ధి సాధ్యం

### టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి

అమరాపురం జూలై 16 ప్రభాతవార్త



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని పుల్లికుంట గ్రామములోసువరిపాలన తొలి అడుగు కార్యక్రమం బుధవారం టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, టిడిపి ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఏడాదిలోపు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టా రని తెలియజేశారు. స్థానిక టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు, రాజుయాదవ్, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు,డీలర్ నాగరాజు, డీలర్ సురేష్, తదితరులు ఇంటింటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా గౌడనకుంట గ్రామం నందు పంచాయతీ కన్వీనర్ నాగరాజు, బూత్ఇంచార్జ్ రామలింగేశ్వర, డీలర్ నాగరాజు, నవీన్, అశోక్ కుమార్, డీలర్ హనుమంతరాయ తదితరులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

## నాగరాజు తండ్రి మృతి నివాళులర్పించిన కన్వీనర్ జెడ్పిటిసి

బ్రహ్మసముద్రం జూలై 16 ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న కన్వీనర్ జెడ్పిటిసి

మండలంలోని బుడిమేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బుడిమేపల్లి మాజీ ఎంపిటిసి క్లస్టర్ ఇంచార్జ్ 1 తండ్రి కురాకుల సత్యానారాయణ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు జెడ్పిటిసి ప్రభావతమ్మ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి సత్యనారాయణ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## బూత్ లెవెల్ ఆఫీసర్లకు ముగిసిన శిక్షణా తరగతులు

### -ఓటరు నమోదు, క్లైముల పరిష్కారం పకడ్బందీగా జరుగాలన్న ఈఆర్వో

ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త

పట్టణంలోని ఆర్డీటీ ఫీల్డు కార్యాలయంలో ఈనెల 8వ తేదీ నుండి ఆరు రోజులపాటు ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాల బూత్ లెవెల్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణా తరగతులు బుధవారంతో ముగిసాయి. ఈ సందర్భగా నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ మాట్లాడుతూ ఓటరు నమోదు, క్లైముల పరిష్కారాల్లో నిర్లక్ష్యం వహించకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రతి క్లైమును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయికు వెళ్లి సరైన పరిష్కారం చూపాలన్నారు. ఏవైనా తీవ్రమైన సమస్యలు ఉన్నపుడు తనతోపాటు ఏఈఆర్వోల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్బాషా, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ సి.వి.వరప్రసాద్, మాస్టర్ ట్రైనర్ డాక్టర్ ఐయ్యన్న తదితరులు పాల్గొన్నారు.



చివరిరోజు శిక్షణ ముగింపు తరువాత ఈఆర్వో డి.తిప్పేనాయక్, ఈడీటీ సి.వి.వరప్రసాద్తో బీఎల్వోలు

## బొప్పాయిలో వైరస్, చీనిలో సూక్ష్మ పోషకాల లోపం

### -'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఏవో బి.రామకృష్ణుడు

ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త



మైలారంపల్లిలో బొప్పాయి తోటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

బొప్పాయి పంటలో వైరస్, చీని పంటలో సూక్ష్మ పోషకాలలైన జింకు, బోరాన్, ఐరన్ లోపం కనబడుతోందని వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు సూచించారు. మండల పరిధిలోని మైలారంపల్లి, రాచేపల్లి గ్రామాల్లో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు. చీనిలో సూక్ష్మ పోషకాల లోపం నివారణకుగాను జింక్ 2 గ్రాములు ఒక లీటరు నీటిలో, ఫార్ములా ఫోర్ను రెండు గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. బొప్పాయిలో మొజాయిక్ వైరస్ అధికంగా ఉందని దీని నివారణకు తయోమిథాక్సమ్ 1 గ్రామును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. పంటల బీమాను వినియోగించుకోవాలని పత్తికు 1,140 రూపాయలు, వేరుశెనగకు 640 రూపాయలు, ప్రీమియం చెల్లించి ఈనెల 31వ తేదీలోగా బీమా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీమా ప్రతినిధి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.



రాచేపల్లిలో చీని రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో బి.రామకృష్ణుడు

## ఉరవకొండలో అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోండి

### -ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యుడు కొకుంట్ల రవి

ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్సాహెబ్తో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజనల్ సభ్యుడు కొకుంట్ల రవి

ఉరవకొండ పట్టణంలో అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజనల్ సభ్యుడు కొకుంట్ల రవి కోరారు. బుధవారం ఆయన మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్ను కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2014 నుండి ఇప్పటివరకు అనేక మంది వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకొని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అనధికారిక లేఅవుట్లు వేసుకొని పంచాయతీకు ప్రజాప్రయోజనార్థం స్థలాలు వదలకుండా రియల్ వ్యాపారం చేసుకొంటున్నారని దీనివల్ల భవిష్యత్తులో పాఠశాలలు, దేవాలయాలు ఇతరత్రా ప్రభుత్వ భవనాలనిర్మాణానికి భూమిదొరకని పరిస్థితులునెలకొన్నాయన్నారు. అలాంటి అనధికారిక అక్రమ లేఅవుట్లను గుర్తించి వారికి నోటీసులు పంపి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీహాలకు స్థలాన్ని కేటాయించాలని కోరారు.అనంతరం గవిమఠం సహాయ కమీషనర్ కె.రాణిను కలిసి మఠానికి చెందిన భూముల్లో ఎన్నిఎకరాల భూమిని ఎస్సీ మాదిగలకు కేటాయించారని వాటి వివరాల జాబితాను తీసుకున్నారు. గవిమఠం భూమి ఎక్కడైనా మిగిలి ఉంటే ఎస్సీలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఎం.రామాంజినేయులు ఉన్నారు.



గవిమఠం సహాయ కమీషనర్ కె.రాణితో వివరాలు తెలుసుకొంటున్న దృశ్యం

## సొసైటీల ద్వారా రైతులకు మరింత చేయూతనిస్తాం

### -తొలి సంతకంతో బాధ్యతలు చేపట్టిన పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర -చంద్రను అభినందనలతో ముంచెత్తిన మండల పార్టీ నేతలు

గోరంట్ల, జులై 16 ప్రభాతవార్త



తొలి సంతకంతో బాధ్యతలు స్వీకరిస్తున్న సింగిల్ విండో అధ్యక్షులు

గోరంట్ల మండలం పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెల్లాలచెరువు చంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ ఎంపిపి నిర్మల విద్యాధరణి, పార్టీ నాయకులు, మాజీ సర్పంచు నరేష్, నిడిమామిడప్ప, నాగే నాయక్, మాజీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి నరసింహులు, గిరిధర్గౌడ్, అజంతుల్లా, సుబ్బరాయుడు, జయరాం, వార్డు మెంబర్ నాగరాజు, మల్లాపల్లి వెంకటరెడ్డి, పాలసముద్రం మనోహర్, మూర్తి, వృషభ, చాంద్బాషా, కలిగేరి గంగిరెడ్డి, గౌనివారిపల్లి తిరుపాల్, పసుపులేటి శ్రీనివాసులు, దేవరకొండ ఉమాశంకర్ తదితరుల సమక్షంలో పట్టణంలోని ఏడిసిసి బ్యాంకులో తొలి సంతకం చేసి చంద్ర బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకొని సంబరాలు చేసుకుంటూ ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులు చంద్రను అభినందనలతో ముంచేత్తారు. చంద్ర నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో పార్టీ నాయకులు శాలువాలు, పూలమాలలతో చంద్రను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనపల్లి రవి, నాగమణి, మాజీ సర్పంచు రవినాయక్, డీలర్ హరీష్రెడ్డి, కురుబ మల్లికార్జున, తిప్పరాసుపల్లి రాజా, టైలర్ నరసింహా, తదితరులు పాల్గొన్నారు.



కన్వీనర్ ఆధ్వర్యంలో చంద్రను సన్మానిస్తున్న దృశ్యం

## గుత్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

గుత్తి, జూలై 16 ప్రభాతవార్త



మద్యం నమూనాలను సేకరిస్తున్న అధికారులు

గుత్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ను బుధవారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ పి.నాగమద్దయ్య, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం.శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాటుసారాపై నిరంతర దాడులు నిర్వహిస్తూ సార రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని, బైండోవర్లు, పెండింగ్ అరెస్టులు కంప్లీట్ చేయాలని, నవోదయం విజయవంతం చేయాలని తెలియచేశారు. గుత్తి స్టేషన్ పరిధిలో ఎక్కడ కూడా నకిలీ మద్యం, కల్తీకల్లు లేకుండా చూడాలని సూచించారు, బెల్టుషాపులపై నిఘా వుంచి కేసులు నమోదు చేయాలని ఆదేశిచారు. స్టేషన్ రికార్డులను పరిశీలించారు, ఎంఆర్పి రేట్లను ఖచ్చితంగా అమలు చేయడానికి మరియు అనధికార మద్యందుకాణాలు మరియు ఏ4దుకాణాల ఉల్లంఘనలను అరికట్టడానికి సూచనలు జారీ చేశారు. నకిలీ మద్యం, స్పురియస్ లిక్కర్, నాటుసారా తయారీ, రవాణ, అమ్మకాలు, సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబరు 14405కు సమాచారం అందించాలన్నారు. అనంతరం పట్టణంలోని ఏ1 రెస్టారెంట్, బార్ను తనిఖీ చేసి రసాయనిక పరీక్ష నిమిత్తం మద్యం నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో గుత్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకులు తింటూ మున్సిపల్ కార్మికుల నిరసన

గుత్తి, జూలై 16 ప్రభాతవార్త



కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య కార్మికులు ఆకులు తింటూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు, కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో న్యాయవాదుల ర్యాలీ

గుత్తి, జూలై 16 ప్రభాతవార్త




ర్యాలీ చేస్తున్న దృశ్యం

కక్షిదారులు రాజీతగ్గ కేసులు ఉన్నవాటిని మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథ చారి సూచించారు. బుధవారం దేశం కోసం మధ్యవర్తిత్వం అన్న అంశంపై కోర్టు ప్రాంగణం నుండి న్యాయవాదులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అవకాశం వున్నంత మేరకు బాధితులు తమ సమస్యలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రత్నం, శ్రీనివాసులు, గంగాధర్, చంద్రశేఖర్, చలపతి, మనోహర్బాబు, ఏజిపి ఫక్రుబాష, విజయభాస్కర్, కృష్ణ, పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ కార్యదర్శికి ఘన సన్మానం

గుత్తి, జూలై 16 ప్రభాతవార్త



కార్యదర్శికి సన్మానం చేసిన దృశ్యం

ఏపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బాషను బుధవారం ఫెడరేషన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం ఆయనను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డానియల్, లక్ష్మణ్, ఆదినారాయణరెడ్డి, శ్యామ్, రవి, ప్రేమావతి, మాధవి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల సొసైటీ డైరెక్టర్ పూల గంగాధర్కు బిజెపి నేతల సన్మానం

### - బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో అభినందనలు

గోరంట్ల, జూలై 16 ప్రభాతవార్త



గంగాధర్ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు స్టేట్ కౌన్సిల్ మెంబరు పూల గంగాధర్కు రాష్ట్ర ప్రభుత్వం కూటమిలో భాగంగా గోరంట్ల సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్గా బిజెపి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి వై.సత్యకుమార్యాదవ్, బిసి సంక్షేమ మరియు చేనేత పరిశ్రమల శాఖా మంత్రి సవితమ్మ ఆశీస్సులతో అవకాశం కల్పించారు. ఈసందర్భంగా పూల గంగాధర్ను గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం పూల గంగాధర్ మాట్లాడుతూ పార్టీ నాకిచ్చిన ఈ అవకాశాన్ని పార్టీ అభివృద్ధికి పాటుపడతానని అదేవిధంగా నాకు సహకరించిన వారందరికీ ముఖ్యంగా జిల్లా అధ్యక్షులకు జిఎంశేఖర్, వైద్యఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్యాదవ్, బిసి సంక్షేమ మరియు చేనేత పరిశ్రమల శాఖామంత్రి సవితమ్మ, మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, పెనుకొండ అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, సీనియర్నాయకులు శంకర్రెడ్డి, నాగరాజుయాదవ్, ఈశ్వర్రెడ్డి, వెంకటాచలం, తాగునీటిసంఘ అధ్యక్షులు హరినాథ్రెడ్డి, శంకర్,అశ్వత్థు, గుంటిపల్లి చంద్ర, బాలకృష్ణ, అశోక్, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, ముంతాజ్, రామాంజమ్మ, పార్వతిబాయి, లక్ష్మీ, శాంతమ్మ, కళ్యాణ్, జయరాంనాయక్, కృష్ణనాయక్, శేషు, వెంకటేశు, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య

గుడిబండ జూలై 16 ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకున్న మంజునాథ్

మండల పరిధిలోని బాలేపల్లి గ్రామానికి చెందిన దళిత కాలనీ వాసుడు రామలింగప్ప కుమారుడు మంజునాథ్ వయస్సు(30) చేసుకున్నట్లు ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలేపల్లి గ్రామానికి చెందిన మంజునాథ్ అనేవ్యక్తి కడుపునొప్పితాళలేక మంగళ వారం రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో స్టోర్ రూమ్ లోని దూలానికి ఉరివేసుకొని మృతి చెందాడని మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బెల్లాలచెరువు చంద్రను సన్మానించిన గోరంట్ల బిజెపి నాయకులు



చంద్రను సన్మానిస్తున్న మండల బిజెపి నాయకులు

గోరంట్ల, జులై 16 ప్రభాతవార్త

మండలంలోని పాలసముద్రం సింగిల్విండో అధ్యక్షునిగా ఎన్నికైన తెలుగు దేశంపార్టీ సీనియర్ నాయకులు బెల్లాలచెరువు చంద్రను మండల భారతీయ జనతా పార్టీ నాయకులు కన్వీనర్ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పట్టణంలోని సహకార సొసైటీ బ్యాంకు వద్ద బుధవారం చంద్ర బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో పార్టీ మండల కన్వీనర్ బోయ లక్ష్మినారాయణ, నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, సింగిల్ విండో డైరెక్టర్ పూల గంగాధర్, వెంకటాచలం, శంకర, తుకారం, తదితరుల ఆధ్వర్యంలో చంద్రను శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## దేవరహట్టిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

గుడిబండ జూలై 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని దేవరహట్టి గ్రామపంచాయతీ లో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిత్రశేఖర్ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో దేవరహట్టి తెదేపా బూత్ ఇంచార్జ్ మూర్తి, సీనియర్ నాయకులు శశిభూషణ్,గుడ్డదహళ్లి రాజు, మూర్తి,ఈరన్న, మంజునాథ్, ఉమేష్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దైవ సేవకులు దేవునికి ఇష్టమైన సేవ చేయాలి.




సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు రెడ్డి వారి నేహెమ్యా నాగరాజు.



సమావేశానికి హాజరైన దైవ సేవకులు.

అనంతపురం రూరల్, జులై 16 ప్రభాతవార్త

సమాజంలోని దైవ సేవకులు దేవునికి ఇష్టమైన సేవ చేయాలని అనంత జిల్లా పాస్టర్వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు తెలిపారు. అనంతపురం జిల్లాపాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 61 వ సర్వసభ్య సమావేశము అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీలోని యేసు కృపామందిరంలో బుధవారంఅధ్యక్షులు పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో దేవుని మహిమకరంగా జరిగింది. జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే అధ్యక్షతన, సెక్రెటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ ప్రార్థించగా దైవ సేవకులు పాటలు పాడి దేవుని నామాన్ని ఘనపరిచారు. పాస్టర్ ప్రకాష్ ఆరాధన జరిపారు.ముఖ్య ప్రసంగీకులు రెవ. వి. ప్రశాంత్ పాస్టర్ దేవుని కిష్టమైన కాపరులను నియమింతును వారు జ్ఞానముతోను వివేకముతోను మిమ్మునేలుదురు. గౌరవఅతిధులు బిషప్పాల్ నిత్యానందం శుభాకాంక్షలు తెలియజేశారు.గౌరవ అధ్యక్షులు రెవ. బందెలరాజు ఏవో బైబిల్ మిషన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు,సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే, ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా, పాస్టర్.కె. లాబాన్ సుధాకర్ పాస్టర్. విజయ్ సింహా, గౌరవ సలహాదారులు బిషప్ వాసు అనిల్ కాంత్, పాస్టర్ వై పి .బాబు, పాస్టర్ శాంసన్ నాయక్, పాస్టర్ గిద్యోను, పాస్టర్ వీరేశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యుడైన పాస్టర్. జే ఇమ్మానియేల్ కన్నరాజు అనంతపురం వైద్య ఖర్చులకు రూ. 5700/ ఆర్థిక సహాయము అందజేశారు. అసోసియేషన్ విచ్చేసిన అతిధులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు ఆశీర్వాద ప్రార్థనతో ముగించారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రైతులకు కందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జూలై 16 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రూరల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళి పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం ఆకుతోట పల్లి గ్రామంలోని రైతు సేవ కేంద్రం వద్ద రైతులకు బుధవారం కందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆకుతోటపల్లి గ్రామంలోని రైతులకు ఉచితంగా కంది ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం రైతులకు ఉచితంగా కందులు అందజేస్తోందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క రైతు వేరుసెనగకు అంతర పంటగా లేదా పూర్తి స్థాయిలో కంది సాగు చేసుకోవాలన్నారు. ఒక్క రైతుకు 4 కేజీ ఉచిత కందులు పంపిణి చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళి రైతులు సూర్య ప్రకాష్ ,పూల నాగరాజు , వెంకటేష్ ,వెంకట రాముడు, ఆదిశేషయ్య , పావని,తదితరులు పాల్గొన్నారు.

